

పందెం బరులు సిద్ధం చేస్తే చర్యలు

రూరల్ సిఐ నాగ ప్రసాద్

ప్రజాశక్తి - పాలకోడేరు

సంక్రాంతి పండుగ నేపథ్యంలో గ్రామంలో కోడిపందేల బరులు సిద్ధం చేస్తే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భీమవరం రూరల్ సిఐ సిహెచ్ నాగ ప్రసాద్ హెచ్చరించారు. శృంగవృక్షం గ్రామంలో పాలకోడేరు ఎస్ఐ సిహెచ్ రామచంద్రరావు, తహశీల్దార్ షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో కోడి పందాలు, పేకాట, జూద క్రీడలు నిర్వహించకుండా సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను అందరూ ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని సూచించారు. జూద క్రీడలు నిర్వహించినా, ఆడినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు శంకర్, లక్ష్మీనారాయణ, సాయి రేఖ సత్యవాణి పాల్గొన్నారు.

మందకొడిగా రబీ నాట్లు..!

- రెండు జిల్లాల్లో మూడున్నర లక్షల ఎకరాల్లో సాగు
- ఇప్పటి వరకూ 70 వేల ఎకరాల్లో మాత్రమే నాట్లు
- జనవరి రెండో వారం వచ్చినా 20 శాతం దాటని దుస్థితి
- నెలాఖరు వరకూ నాట్లు కొనసాగే అవకాశం
- 20వ తేదీ తర్వాత వంతుల విధానం అమల్లోకి!
- కొల్లేరు భూములు ఇ-క్రాప్ సంగతేమిటి?



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రెండు జిల్లాల్లోనూ మందకొడిగా రబీనాట్లు సాగుతున్నాయి. ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో నెలకొన్న ఆలస్యం రబీ సాగుపై పడింది. దీంతో జనవరి రెండో వారం వచ్చినా 20 శాతం మాత్రమే రబీ నాట్లు పూర్తయ్యాయి. ప్రస్తుత రబీలో పశ్చిమగోదావరి జిల్లాలో 2.50 లక్షల ఎకరాలు, ఏలూరు జిల్లాలో 1,09,895 ఎకరాల్లో రైతులు రబీ సాగు చేస్తున్నారు. ఖరీఫ్ మాసూళ్లు త్వరితగతిన పూర్తయినప్పటికీ ధాన్యం కొనుగోలులో నెలకొన్న ఇబ్బందులతో రైతులు రబీ సాగులో ముందుకెళ్లలేకపోయారు. దీంతో జనవరి రెండోవారం వచ్చినప్పటికీ పశ్చిమగోదావరి జిల్లాలో 43 వేల ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో 27 వేల ఎకరాల్లో మాత్రమే రబీ నాట్లు పూర్తయ్యాయి. అంటే రెండు జిల్లాల్లోనూ కలిపి 20 శాతం వరకూ నాట్లు జరిగాయి. ఇంకా దాదాపు 80 శాతం నాట్లు వేయాల్సి ఉంది. జనవరి నెలాఖరు వరకూ రబీ నాట్లు సాగే అవకాశం ఉందని దీన్నిబట్టి తెలుస్తోంది. జనవరి 20వ తేదీ తర్వాత వంతులవారీ విధానం అమల్లోకి తెచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే రైతులు సాగునీటి సమస్యను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. దీంతో రైతుల్లో ఒకింత ఆందోళన సైతం నెలకొంది. రబీలో నాట్లు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు తగిన చర్యలు తీసుకోలేకపోయారనే చర్చ నడుస్తోంది. రెండు జిల్లాల్లోనూ అత్యధికంగా బెంగాలీ కూలీలు రబీ నాట్లు వేసే ప్రక్రియలో పాల్గొంటున్నారు. ఎకరానికి రూ.నాలుగు వేలు చొప్పున కాంట్రాక్ట్‌కు తీసుకుని జిల్లాలో నాట్లు వేస్తున్నారు. ఇప్పటికే ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు రబీ మాసూళ్ల సమయానికి పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళన సైతం ఇప్పటి నుంచే వెంటాడుతోంది. ఖరీఫ్‌లో తెచ్చిన నూతన ధాన్యం కొనుగోలు విధానంపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. తేమశాతం, తూకం తేడాల పేరుతో రైతుల నుంచి మిల్లర్లు డబ్బు తిరిగి కట్టించుకోవడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇదే పరిస్థితి రబీలో ఎదురైతే ఏమిటనే ప్రశ్న రైతులను వెంటాడుతోంది.

కొల్లేరు భూములకు ఇ-క్రాప్ ఎలా..!

రెండు జిల్లాల పరిధిలోని దెందులూరు, భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు, ఆకివీడు, కైకలూరు వంటి పలు మండలాల పరిధిలో కొల్లేరు భూముల్లో రైతులు సాగు చేశారు. వీటిని అనసరి భూములంటారు. ఈ భూములకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉండవు. వందల ఏళ్ల నుంచి రైతులు పన్ను కట్టి సాగు చేసుకుంటున్న భూములివి. ఇ-క్రాప్ కాని భూములకు సంబంధించి ధాన్యం కొనుగోలు చేయడం సాధ్యం కాదని ప్రభుత్వం చెబుతోంది. మరీ పట్టాదారు పాస్ పుస్తకాలు లేని కొల్లేరు భూములను రైతులు ఇ-క్రాప్ ఏవిధంగా చేసుకోవాలనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇ-క్రాప్ చేయకపోతే రబీ సాగు పూర్తయ్యాక రైతులు ధాన్యం ఏవిధంగా విక్రయించాలో తెలియని పరిస్థితి ఏర్పడనుంది. కొల్లేరులో సాగైన వరి భూములకు సంబంధించి ఇ-క్రాప్ నమోదుపై జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటి నుంచే సరైన నిర్ణయం తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. రబీ ధాన్యం కొనుగోలులో ఇబ్బంది పెడితే తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారనుందని చెబుతున్నారు. కొల్లేరు భూముల్లోని ధాన్యం కొనుగోలుపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.


గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ ప్రశాంతి



ప్రజాశక్తి - భీమవరం

ఈ నెల 8న భీమవరంలో నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలకు భీమవరం పట్టణంలోని వివిధ కళాశాలల్లో పది పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించే గ్రూప్-1 పరీక్షలకు 4,063 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్‌టిక్కెట్‌తోపాటు ప్రభుత్వం గుర్తించిన ఏదైనా ఒక ఒరిజినల్ ఫొటో గుర్తింపుకార్డును వెంట తీసుకురావాలని సూచించారు. దిరుసుమర్రు రోడ్డులోని కెజిఆర్ఎల్ అటానమస్ కళాశాల, కెజిఆర్ఎల్ పీజీ కళాశాల, కెజిఆర్ఎల్ ఫార్మసీ, డిఎన్ఆర్ అటానమస్, విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శ్రీ విష్ణు ఇంజినీరింగ్ మహిళా కళాశాల, విఎస్‌కె డిగ్రీ, సిఎస్ఎన్ డిగ్రీ అండ్ పీజీ, శ్రీ ఆదిత్య డిగ్రీ, బ్రౌనింగ్ జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేవారని తెలిపారు. పది మంది లైజనింగ్ అధికారులు, 10 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లను నియమించినట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సమన్వయాధికారిగా ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసిరాజును నియమించామని తెలిపారు. ఉదయం జరిగే పరీక్షకు 9.45 గంటల్లోపు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 1.45 గంటల్లోపు అభ్యర్థులు కచ్చితంగా పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని పేర్కొన్నారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపరు-1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. పరీక్షా సమయం పూర్తయ్యేవరకు అభ్యర్థులను బయటికి వెళ్లేందుకు అనుమతించబోరని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్, స్మార్ట్ వాచ్, బ్లూటూత్, కాలుక్యులేటర్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోరని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సమీపంలో జిరాక్స్, ఆన్‌లైన్ కేంద్రాలను మూసివేసేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలకు సంబంధించి సీల్డ్ కవర్‌ను అభ్యర్థులు ముందే ఓపెన్ చేసేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గర్భిణులు, విభిన్న ప్రతిభావంతులైన అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కింది అంతస్తులోనే పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేసేలా సూచనలు జారీ చేశామని పేర్కొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి జోగి రమేష్

అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదు

గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్

లక్ష్మణేశ్వరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి - నరసాపురం

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదని, రాష్ట్రంలో నూతన పాలనకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి.రమేష్ అన్నారు. శనివారం రూ.20 కోట్లతో నిర్మించనున్న లక్ష్మణేశ్వరం నుంచి పెదమైనవానిలంక బిటి రహదారికి శంకుస్థాపన చేశారు. రూ.3 కోట్లతో నరసాపురం నుంచి క్రరింశెట్టివారిపాలెం బిటి రాహదారికి శంకుస్థాపన, రూ.4.24 కోట్లతో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ,17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జున, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి.ప్రసాదరాజు, జెడ్‌పి ఛైర్మన్ కవురు.శ్రీనివాస్‌తో కలిసి మంత్రి జోగి.రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జెవి.మురళి, రాష్ట్ర కనీస వేతనాలు సలహా కమిటీ ఛైర్మన్ బర్రి.లీల, ఎంబిసి ఛైర్మన్ పెండ్ర.వీరన్న, డిసిఎంఎస్ ఛైర్మన్ వేండ్ర.వెంకటస్వామి, మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ పాల్గొన్నారు.

జిఒ నెం.1 రద్దు కోరుతూ సిపిఎం నిరసన

ప్రజాశక్తి - వీరవాసరం

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ నెం.1ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహమూర్తి డిమాండ్ చేశారు. శనివారం నవుడూరు సెంటర్ వద్ద జిఒ నెం.1 ప్రతులను చించివేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ సభలను, ర్యాలీలను కట్టడి చేస్తూ నిరంకుశమైన జిఒను తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇదే జిఒ గతంలో ఉంటే జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలు, రోడ్‌షోలు, బహిరంగ సభలను నిర్వహించి ఉండేవారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో యాళ్లబండి మారియ్యనాయుడు, మైగాపుల త్రిమూర్తులు, పాలా కోటేశ్వరరావు, బచ్చు రామారావు, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, మొల్ల అప్పారావు పాల్గొన్నారు.



నవుడూరులో జిఒ 1 ప్రతులను చించుతూ నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు

పాలకొల్లు: రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జిఒ నెం.1ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ కోరారు. శనివారం సంఘ కార్యాలయంలో గుబ్బల సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, దానిని కాలరాయాలని ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. సమావేశంలో వి.సత్యనారాయణ, ఎం.లక్ష్మీనారాయణ, జుత్తిగ రాము, తమ్మా సూర్యారావు, బి.రామారావు పాల్గొన్నారు.

తణుకులో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - తణుకురూరల్

మద్దాల వెంకటస్వామి, తాళ్లూరి మురళీ వెంకటేశ్వరరావు స్మారక కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక అమరవీరుల భవనం వద్ద నిర్వహించిన ఈ శిబిరంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ మాట్లాడుతూ ఈ సేవా కేంద్రం ద్వారా ఉచిత కుట్టుమిషన్, కంప్యూటర్, న్యాయసహాయ కేంద్రం వంటివి నిర్వహిస్తున్నామని తెలిపారు. పలువురు దాతలు తమ తల్లిదండ్రుల పేరుతో వీటిని అందించారన్నారు. పోరాటాలు మాత్రమే కాకుండా ప్రజలు సమస్యల్లో ఉన్నప్పుడు సేవా కార్యక్రమాలు దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అజయకుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చినవీరభద్రరావు, ఎన్.ఆదినారాయణబాబు, కామన మునిస్వామి, ఎస్.వెంకటేశ్వరరావు, గార రంగారావు, టి.రామకృష్ణ, మ్యాక్స్ విజన్ ఆసుపత్రి అప్తమాలజిస్ట్ డాక్టర్ ఎల్.సునీత, కోఆర్డినేటర్ ఎస్.సాయిపవన్, కె.దివ్య, ఎఆర్ టెక్నీషియన్ డి.శేఖర్, కె.ఫణి తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ముదునూరి కృషి ఎనలేనిది

మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి - నరసాపురం

రాష్ట్రంలో పులివెందుల నియోజకవర్గాన్ని మరిపిస్తూ నరసాపురం నియోజకవర్గాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అభివృద్ధి చేస్తున్నారని గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి. రమేష్ అన్నారు. శనివారం లక్ష్మణేశ్వరంలో గడపగడపకూ మన ప్రభుత్వం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి రమేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రసాదరాజు 146 రోజులపాటు గడపగడపకూ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారన్నారు. రూ.490 కోట్లతో చేపట్టిన వశిష్ట వారధి నిర్మాణం చరిత్ర పుటల్లో ఈ నియోజకవర్గం ఉన్నంతకాలం నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వం కుల మతాలు, పార్టీలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, వెల్నెస్ సెంటర్లు నిర్మాణాలు పూర్తిచేసిన ఘనత శాసనసభ్యునికే దక్కుతుందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు.నాగార్జున మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రానికే నరసాపురం నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందని, ఈ ఘనత ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి.ప్రసాదరాజుకే దక్కిందని తెలిపారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు గాను ఒక్క నరసాపురం నియోజకవర్గంలో గడపగడపకూ కార్యక్రమం పూర్తయి ముగింపు కార్యక్రమం జరుపుకోవడం, తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. విద్య, వైద్యంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి వాటికి ఎంతో ప్రాధాన్యతిచ్చి వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారని తెలిపారు. జెడ్‌పి ఛైర్మన్ కవురు.శ్రీనివాస్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా మెరుగైన పరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. జెసి మురళి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. సమస్యలను పరిష్కరించి 2023 డిసెంబరు నాటికి సర్వే పూర్తి చేసి ప్రజలకు తమ భూములను అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియోజకవర్గంలో పర్యటించినప్పుడు 3200 కోట్లు రూపాయల విలువైన పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని తెలిపారు. శనివారం నరసాపురం నియోజకవర్గంలో రూ.23 కోట్లతో రెండు మెయిన్ రోడ్లకు శంకుస్థాపన చేశామని తెలిపారు. నియోజకవర్గంలో 41 గ్రామాల్లో పర్యటించామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాలు సలహా కమిటీ ఛైర్మన్ బర్రి.లీల, ఎంబిసి ఛైర్మన్ పెండ్ర.వీరన్న, డిసిఎంఎస్ ఛైర్మన్ వేండ్ర.వెంకట స్వామి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్

భీమవరం జైలులో జడ్జి తనిఖీ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.పవన్ కుమార్ స్థానిక ప్రత్యేక కారాగారాన్ని శనివారం తనిఖీ చేశారు. ముందుగా రాజీ చేయడానికి వీలుగా ఉన్న కేసుల వివరాలు పరిశీలించారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా నేరారోపణ చేయబడి రిమాండ్ లో ఉన్న వారికి ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. జైలు శిక్ష అనేది మానవునిలో క్రమశిక్షణ, పరివర్తన, బాధ్యతను నేర్పుతుందన్నారు. ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్ అదాలత్ ద్వారా ముద్దాయిల కేసులు కూడా పరిశీలించబడతాయన్నారు. కార్యక్రమంలో ఉచిత న్యాయ సలహాదారులు లోకేశ్వరారావు, రమేష్, పిఎల్‌వి కమల్ రాజు పాల్గొన్నారు.

అడ్డుకట్ట తొలగించాలని మత్స్యకారుల నిరసన

ప్రజాశక్తి - పెనుగొండ

వశిష్ట గోదావరి నీరు కిందకు ప్రవహించకుండా సిద్ధాంతం ఇసుక ర్యాంపు నిర్వాహకులు అడ్డుకట్ట వేయడంపై మత్స్యకారులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ దిగువకు గోదావరి నీరు సక్రమంగా ప్రవహించే అవకాశం లేకుండా లారీల రాకపోకలకోసం గోదావరిలో అడ్డుకట్ట ఏర్పాటు చేయడంతో తమ జీవనోపాధి దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యసంపద లేక పస్తులుంటున్నామని వాపోయారు. తక్షణం గోదావరిలో అక్రమంగా వేసిన అడ్డుకట్టను తొలగించి తమ జీవనోపాధిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్రి కనకరాజు, కొండలరావు, అర్జున్‌రావు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న మత్స్యకారులు

కట్టడి ఇలాగేనా..!

చర్చనీయాంశమైన కొండ్రుప్రోలులో యువతిపై దాడి ఘటన

దిశ యాప్, చట్టం పని తీరుపై అంతా ఆర్భాటమే

మహిళలకు అణువణువునా రక్షణ కల్పించేందుకు దిశ చట్టం తీసుకొచ్చామని ప్రజాప్రతినిధుల ఆర్భాటపు ప్రచారం.. దిశ యాప్‌తో మహిళల రక్షణకు కృషి చేస్తున్నామని పోలీసు అధికారుల హడావుడీ అంతా బాగుంది. మరి 'అర్ధరాత్రి ఆడది ఒంటరిగా రోడ్డుపై తిరగగలిగిన నాడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు' అని మహాత్ముడు చెప్పిన మాట అటుంచి అర్ధరాత్రి ఆడది ఇంటి వద్ద తన కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితంగా ఉంటే చాలనుకునే పరిస్థితి కొండ్రుప్రోలు ఘటన తెరపైకి తీసుకొచ్చింది.

తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు ఘటన మన వ్యవస్థలో లోపాలను తేటతెల్లం చేస్తోంది. గ్రామాల్లో చీమ చిటుక్కుమన్నా తెలిసేలా వాలంటీర్ల వ్యవస్థ, మహిళలకు సంబంధించి రక్షణకు మహిళా సంరక్షణ కార్యదర్శుల (మహిళా పోలీసులు)ను నియమించామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నా ఒక ఉన్మాది దాడిని నిలువరించకపోవడంలో వైఫల్యం వ్యవస్థలోని డొల్లతనాన్ని తేటతెల్లం చేస్తోంది. యువతిని కొంతకాలంగా ఉన్మాది వేధిస్తుండటం, ఈ విషయంపై ఆమె తండ్రి ఆ ఉన్మాదిని హెచ్చరించడం అందరికీ తెలియకపోవచ్చు. అయితే దానికి ప్రతీకారంగా ఆ ఉన్మాది బాధిత కుటుంబానికి చెందిన గడ్డివాము తగులబెట్టడం ఆ గ్రామంలో అందరికీ తెలిసిందే. మరి గ్రామంలోని అధికార వ్యవస్థ దృష్టికి ఈ ఘటన రాలేదా. వస్తే దీని వెనుక ఉన్న వాస్తవాలేంటని పరిశీలిస్తే వేధింపుల అంశం బయటకు వచ్చేది. వెనువెంటనే పోలీసు శాఖ అప్రమత్తమై బాధిత కుటుంబంతో మాట్లాడటం, అదే సమయంలో ఆ ఉన్మాదిని తీవ్రంగా హెచ్చరించి ఉంటే దాడికి తెగబడే ధైర్యం సన్నగిల్లే అవకాశం ఉండేది. ధైర్యంగా ఇంట్లో ఉన్న యువతిని బయటికి రప్పించేలా ఆ ఇంటికి విద్యుత్ సరఫరా నిలిపివేసి విచక్షణారహితంగా దాడి చేశాడంటే ఎంతటి ఉన్మాదో స్పష్టమవుతోంది. గతంలో తణుకు ప్రాంతంలో కృపారాణి అనే మహిళ వేధింపుల ఫలితంగా బలవన్మరణానికి పాల్పడింది.



అప్పటికీ ఈ దిశ చట్టం లేదు. యాప్ కూడా లేదు. మరి ప్రస్తుతం అవి అందుబాటులో ఉన్నా వాటిపై ప్రజల్లో.. ప్రధానంగా మహిళల్లో సరైన అవగాహన, నమ్మకం లేదని తాజా ఘటన రుజువు చేస్తోంది. వాలంటీర్లను వెంటబెట్టుకుని ఒక కానిస్టేబుల్, లేదా మహిళా పోలీసులకు టార్గెట్ పెట్టి జనసమ్మర్ధ ప్రాంతాల్లో అందరి స్మార్ట్‌ఫోన్లలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించడంపై పెడుతున్న శ్రద్ధ అభినందనీయమే. అయితే యాప్ డౌన్‌లోడ్‌తోనే అంతా అయిపోతుందనుకుంటే మహిళలపై ఎందుకు ఇంకా అత్యంత భయంకరంగా అఘాయిత్యాలు చోటుచేసుకుంటున్నాయనేది ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు పరిశీలించాలి. యాప్ ద్వారా సాయం కోరిన మహిళకు రక్షణ అందించడమే కాకుండా నేరుగా పోలీసు స్టేషన్‌కు వచ్చిన బాధితురాలి వివరాలు బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకునే దగ్గర నుంచి, బాధితురాలి ఫిర్యాదుపై శల్య ప్రశ్నలు, అవమాన, ఇబ్బందికర ప్రశ్నలు మాని దర్యాప్తుపై దృష్టి సారించి మృగాళ్ల ఆటకట్టిస్తే ఎంతోకొంత అధికార వ్యవస్థపై నమ్మకం పెరిగే అవకాశం ఉంటుంది. ఫిర్యాదు చేసి మరో కొత్త సమస్య తెచ్చుకోవడం ఎందుకనే అభిప్రాయం చాలా మందిలో నెలకొనడానికి పోలీసు శాఖ తీరే కారణం. కనీసం దిశ పోలీసు స్టేషన్‌లోనైనా అధికారులు మహిళలు అయ్యి ఉంటే కొన్ని సమస్యలు, ఇబ్బందులను స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం ఉంటుంది. అంతే తప్ప ఘటన జరిగినప్పుడు, ప్రభుత్వం పేరు కోసం పాకులాడుతూ హడావుడి, ఆర్భాటపు ప్రచారం వల్ల బాధితులకు ఒరిగేదేమీ ఉండదని, దాడులు కొనసాగుతూనే ఉంటాయని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు, అధికారులు ఆ దిశగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతే తప్ప జనం రోడ్లపైకొచ్చి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం లేకుండా వారి గొంతు నొక్కేలా జిఒ నెం.1 వంటి వాటిని తీసుకురావడం ఆపి మృగాళ్ల కట్టడికి ఇంకేమి జిఒలు తీసుకురావాలి, అధికార యంత్రాంగంలో ఎటువంటి మార్పులు తీసుకురావాలనే దానిపై దృష్టి సారించాలని మహిళా లోకం కోరుతోంది.

- వివిఎస్ఎస్‌వి.ప్రసాద్

ఇళ్ల నిర్మాణంపై సమీక్ష

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఉగాది నాటికి లక్ష్యానికి అనుగుణంగా జగనన్న గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ ఎవివి.రామస్వామి తెలిపారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో హౌసింగ్‌పై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఉగాది నాటికి 1405 ఇళ్ళు పూర్తి చేయాల్సి ఉండగా, నేటికి 1057 పూర్తి చేశారని, మిగిలిన 351 నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉందని తెలిపారు. మండలంలో 15 అప్రోచ్ రోడ్లకు గాను 7 పూర్తి కాగా, 5 వివిధ దశల్లో ఉన్నాయని, 3 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ మల్లేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎఇ నాగిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ లోకేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


జాతరలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

పల్లాలమ్మ జాతర ప్రారంభం

ప్రజాశక్తి - పెనుమంట్ర


ఆలమూరులో మూడు రోజులపాటు జరిగే పల్లాలమ్మ జాతర మహోత్సవం శనివారం ప్రారంభమైంది. అమ్మవారిని వీధుల్లో ఊరేగించి పిండి వంటలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ జాతర సందర్భంగా ప్రతి ఇంట్లో బంధువుల రాకతో సందడి నెలకొంది. ఐదు సంవత్సరాలకోసారి జరిగే ఈ జాతరలో చుట్టు పక్కల గ్రామాల నుంచి యాత్రికుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ సందర్భంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. పెనుగొండ సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ బి.సురేంద్రకుమార్ జాతరలో అల్లర్లు జరగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పల్లాలమ్మ జాతరలో ప్రముఖులు పాల్గొని అమ్మవారి దర్శించుకుంటారని కమిటీ బృందం తెలిపింది.


దొడ్డనపూడిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పాల్గొన్న డిఎంహెచ్ఒ మహేశ్వరరావు

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతివ్వాలి

ప్రజాశక్తి - కాళ్ల

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతోపాటు, ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యతివ్వాలని డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ డి.మహేశ్వరరావు అన్నారు. కాళ్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో దొడ్డనపూడి గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్, టిబి, బిపి తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.గులాబ్‌రాజ్ కుమార్, డాక్టర్ పి.ఉమామహేశ్వరి, సిహెచ్ఒడి.విజయవతి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.


ప్రజల సమస్యలు వింటున్న పొత్తూరి రామరాజు

మొగల్తూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - మొగల్తూరు

వైసిపి పాలనలో సామాన్యుడి జీవితం దుర్భరంగా మారిందని టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. శనివారం మొగల్తూరులో టిడిపి మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కూరగాయల మార్కెట్, గాంధీ బొమ్మ సెంటర్లో దుకాణాల వద్దకెళ్లి ప్రజలతో మాట్లాడారు. వైసిపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కత్తిమండ ముత్యాలరావు, ఏడుకొండలు, పాల రాంబాబు, గోపాలం పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : సర్పంచి

ప్రజాశక్తి - ఉండి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎన్‌ఆర్‌పి అగ్రహారం గ్రామ సర్పంచి సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు అన్నారు. శనివారం ఎన్‌ఆర్‌పి అగ్రహారం గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన 17 పెన్షన్లను, 7 కొత్త రేషన్ కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కొత్త పెన్షన్ ఇవ్వాలంటే ఎవరైనా పింఛనుదారుడు మృతి చెందాల్సి ఉండేదని, నేడు ప్రభుత్వం అర్హులందరికీ పారదర్శకంగా పింఛన్లు ఇస్తోందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులు అందరితో ఆమె కేకు కటింగ్ చేయించి వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మున్నలూరి సువర్ణ లక్ష్మి శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచి కడలి సత్యనారాయణ, వైసిపి గ్రామ అధ్యక్షుడు విప్పర్తి మాణిక్యాలరావు పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటాం : శివ


ఉండి: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఒక కాలు పూర్తిగా ముక్కలుగా విరిగిపోయి మంచంమీద ఉన్న చింతపల్లి శ్రీనివాస్‌ను ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు శనివారం పరామర్శించారు. శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన శివరామరాజు మాట్లాడుతూ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో అతని కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతోందన్నారు. వారి కుటుంబానికి శివ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థికంగా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. శ్రీనివాస్ కాలు మూడు ముక్కలు కావడంతో మూడు ఆపరేషన్లు పడుతున్నాయని తెలిపారు. శ్రీనివాస్ త్వరగా కోలుకొని తిరగాలని శివరామరాజు ఆకాంక్షించారు.

కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

భీమవరం రూరల్: ఫిబ్రవరి 11వ తేదీన కోర్టుల్లో పెండింగ్‌లోని, రాజీ పడదగిన క్రిమినల్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోలీస్ అధికారులకు భీమవరం ఒటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పవన్‌కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక కోర్టు హాల్ వద్ద నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందస్తుగా రాజీ చేయదగిన కేసులను గుర్తించి నోటీసులిచ్చి ఉభయ కక్షిదారులు సమన్యాయం పొందేలా సమన్వయ పర్చాలన్నారు. లోక్ అదాలత్ ముఖ్యోద్దేశం తెలపాలన్నారు. లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించేందుకు ప్యానల్ లాయర్స్ ద్వారా న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

గంగయ్యకు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు

ప్రజాశక్తి - కాళ్ల


సోడదాసి గంగయ్య

కాళ్లకూరు గ్రామానికి చెందిన సోడదాసి గంగయ్య అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపికయ్యారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ బహుజన సమైక్య సంఘాన్ని రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసి అంబేద్కర్ పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు, రాజ్యాంగ ఆవశ్యకత సదస్సులు నిర్వహిస్తున్నారు. గంగయ్య చేసిన సేవలకు గాను అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం ఏలూరులో రెవెన్యూ కార్యాలయంలో ప్రదానోత్సవం జరగనుంది. రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, ఎసిపి ఎం.సత్తిబాబు, ప్రముఖుల చేతుల మీదుగా ఆయన అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డును అందుకోనున్నారు. గంగయ్య ఈ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల పలువురు దళిత నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పది విద్యార్థికి ట్యాబ్ అందజేత

ప్రజాశక్తి - కాళ్ల

పదో తరగతి (2022) పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి ట్యాబ్ అందజేయడం అభినందనీయమని కోపల్లె హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.సత్య నారాయణమూర్తి అన్నారు. కోపల్లె హైస్కూల్లో పదో తరగతిలో మొదటి స్థానం సాధించిన కొర్రకూటి మధు వెంకటసత్తిబాబుకు శనివారం టాబ్ బహూకరించారు. బైర్రాజు అప్పల నరసమ్మ జ్ఞాపకార్థం బైర్రాజు ఫౌండేషన్ గ్రామ వికాస సమితి కన్వీనర్ పెన్మత్స రంగరాజురాజు చేతులమీదుగా ట్యాబ్ అందజేశారు. వాండ్రం మాజీ సర్పంచి గోడి గోవింద్ హైస్కూల్‌కు బీరువాలు అందజేశారు. కార్యక్రమంలో బైర్రాజు ఫౌండేషన్ కోఆర్డినేటర్ పెనుమాక భానుమూర్తి, ఉపాధ్యాయులు జి.కనకరాజు పాల్గొన్నారు.

అద్దేపల్లి జయంత్యుత్సవాలను నిర్వహిస్తాం : నిమ్మల

ప్రజాశక్తి - పాలకొల్లు

అంబేద్కర్ శత జయంత్యుత్సవం, అల్లూరి సీతారామరాజు 125వ జయంత్యుత్సవ వేడుకలు ఏ విధంగా సంవత్సరం పొడవునా నిర్వహించామో అదేవిధంగా మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి 125వ జయంత్యుత్సవాలు 2025లో ఘనంగా నిర్వహిస్తామని ధర్మారావు ఫౌండేషన్ ఛైర్మన్ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. అద్దేపల్లి 125వ జయంత్యుత్సవం 2025లో జరుగుతుందని, ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - ఉండి



మాట్లాడుతున్న డిఆర్‌సి ఎఒ కాళీమాత

రైతులు యాజమాన్య పద్ధతుల ద్వారా సాగుచేయడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని ఎడిఎ కెఎస్ఎస్ శ్రీనివాసరావు అన్నారు. ఉప్పులూరు గ్రామం రైతు భరోసా కేంద్రం వద్ద ఆత్మవారి సౌజన్యంతో వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు కెఎస్ఎస్.శ్రీనివాస్, డిఆర్‌సి ఎఒ కాళీమాత హాజరై రైతులకు పురుగుమందుల వాడకం, వరికి తెగుళ్ల నీటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య, గ్రామ సర్పంచి యర్రా దుర్గారావు, ఎంపిటిసి నిమ్మల కేశవ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు మహేంద్ర పాల్గొన్నారు.

శరవేగంగా తెలగా కళ్యాణ మండపం పనులు

పజాశక్తి - నరసాపురం టౌన్


పనులను పరిశీలిస్తున్న సభ్యులు

నరసాపురం తెలగా కళ్యాణ మండపం రెండో అంతస్తు అభివృద్ధి పనులు కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్నాయుడు ఆర్థికసాయంతో శరవేగంగా జరుగుతున్నాయి. రూ. కోటి వ్యయంతో తెలగా కళ్యాణ మండప రెండో అంతస్తు నిర్మాణానికి, ఏసిలు, జనరేటర్స్ ఏర్పాటుకు కొవ్వలి రామ్మోహన్నాయుడు విరాళం అందించారు. శనివారం జరిగిన రెండో అంతస్తు స్లాబు పనులను కోటిపల్లి కన్నబాబు, సంకు భాస్కరనాయుడు, నంద్యాల బాబు, అరెటి వేణుగోపాల్, భోగిరెడ్డి ముత్యం, కోటిపల్లి గోపాలరావు పరిశీలించారు.

'జోగయ్యను విమర్శించడం తగదు'

ప్రజాశక్తి - మొగల్తూరు

కాపు సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్యను విమర్శించడం తగదని కాపు సంక్షేమ సేన నాయకులు తెలిపారు. శనివారం కొత్త పాలెంలో కొత్తపల్లి రాంబాబు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సేన నియోజకవర్గ అధ్యక్షుడు వలవల నాని. పొలిశెట్టి గణేశ్వరరావు, కొత్తపల్లి రాంబాబు, దూది బాబు మాటాడారు. జోగయ్య కాపులకు 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని పోరాడుతుంటే రాజకీయ ఉనికి, తమ పదవులను కాపాడుకోవడానికి మొగల్తూరు వైసిపి నాయకులు మోటుపల్లి రామ భాస్కరరావు, తన్నీడి గిరి విమర్శించడం దారుణమన్నారు. కొత్తపల్లి సుబ్బారాయుడు సహకారంతో నేడు సొసైటీ పదవిని అనుభవిస్తున్న రామభాస్కరరావు కొత్తపల్లి వెన్నంటి ఉండకుండా ఆయనను మోసం చేయలేదా అని ప్రశ్నించారు. జోగయ్య ఎంపీగా తీర గ్రామాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. రామభాస్కరరావు కేవలం అధికార పార్టీలో ఉనికి, పదవి కాపాడుకునేందుకు సంఘీయులను విమర్శించాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో దాసరి కృష్ణాజీ. పులి భుజంగరావు, లక్కు బాబి, పులపర్తి వంశీ కృష్ణ, రాంబాబు, కొండేటి తాతాజీ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి : శివరామరాజు

ప్రజాశక్తి - ఉండి

రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని శివ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, ఉండి మాజీ ఎంఎల్ఎ వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మహదేవపట్నం గ్రామంలో రైతులతో శనివారం ఆయన మాట్లాడారు. నేడు రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక, వాతావరణ పరిస్థితులు అనుకూలించక అప్పులు ఊబిలో పడి విలవిల్లాడుతున్నారని వాపోయారు. వ్యవసాయం చేయాలంటేనే అన్నదాత ముందుకు రాని పరిస్థితులు నెలకొనడం దయనీయమన్నారు. జై కిసాన్ అనే నినాదం ఆచరణలో ముందుకు సాగటం లేదని వాపోయారు. రబీకి అవసరమైన సాగు నీరు అందించాలని, ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు రాయితీపై ఇవ్వాలని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు రైతును ప్రోత్సహించాలని కోరారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ సాగు చేసేందుకు యువతరం ముందుకొచ్చేలా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఆహార ఉత్పత్తులు పండించే రైతును ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. శివరామరాజు వెంట నాయకులు పొత్తూరి వెంకటేశ్వర రాజు, దూసనపూడి రాంబాబు, వత్సవాయి సూర్యనారాయణ రాజు ఉన్నారు.

హేకథాన్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఐటి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6 నుంచి 12వ తేదీ వరకూ ఐదు రోజులపాటు జాతీయస్థాయిలో బూట్ క్యాంప్, 24 గంటల పాటు హేకథాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.జగపతిరాజు చెప్పారు. దీనికి సంబంధించి పోస్టర్‌ను కళాశాల ఉపాధ్యక్షులు ఎస్‌వి.రంగరాజు శనివారం కళాశాలలో మేనేజ్మెంట్ మీటింగ్ హాల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కన్వీనర్ బిహెచ్‌విఎస్ రామకృష్ణంరాజు, కోఆర్డినేటర్ ఐ.హేమలత మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌కు చెందిన బ్రెయినోవిజన్ సాంకేతిక సంస్థ సంయుక్త సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలువురు విద్యార్థులు పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.కిషోర్‌రాజు, బి.తేజశ్రీ, వి.సాయిబాబా, ఎంకె.సత్యవర్మ పాల్గొన్నారు.

కోటేశ్వరరావుకు కళారంగ విజ్ఞాన్ అవార్డు

ప్రజాశక్తి - ఆకివీడు

పాటల కోటిగా ప్రాచుర్యం పొందిన ప్రముఖ గాయకుడు, స్థానిక లలిత కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సింగవరపు కోటేశ్వరరావు కళారంగ అవార్డు లభించింది. గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన ప్రముఖ లలిత కళా సంస్థ కళానిలయం వార్షిక ఉత్సవాల్లో కోటేశ్వరరావును కళారంగా విజ్ఞాన్ అవార్డుతో సత్కరించారు. గాయకుడిగా 200లకు పైగా అవార్డులు పొందిన ఆయన, రెండు దశాబ్దాలుగా స్థానికంగా లలిత కళా సంస్థ సరిగమ సంగీత పరిషత్‌ను స్థాపించి ఎందరో ఔత్సాహిక కళాకారులను గాయకులను ప్రోత్సహించారు. కళా రంగంలో ఆయన చేసిన సేవలకు గాను ఈ అవార్డు లభించింది.


అవార్డుతో కోటేశ్వరరావు

నేడు అంతర్జాతీయ క్రీడాకారునికి సత్కారం


ప్రజాశక్తి - పాలకొల్లు

హరివిల్లు ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన స్థానిక లయన్స్ కమిటీ హాల్లో అంతర్జాతీయ బాస్కెట్ బాల్ క్రీడాకారుడి సత్తిసుబ్బన్న రెడ్డిని సత్కరించనున్నట్లు సంస్థ అధ్యక్షులు వంగా నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన దేశ విదేశాల్లో ఆడి ప్రఖ్యాతి గాంచినట్లు తెలిపారు. ఈ క్రమంలో సత్తి సుబ్బన్న రెడ్డిని ఘనంగా సత్కరిస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రముఖ సామాజిక కార్యకర్త వేగేశ్న వెంకట తిరుపతి రాజును కూడా సత్కరిస్తున్నట్లు చెప్పారు. పట్టణ అధ్యక్షులు పోలిశెట్టి రాధాకృష్ణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నరసింహరాజు, సిఐ అఖిల్ జామ, భీమవరం, నరసాపురం ఆర్‌టిసి డిపో మేనేజర్లు వి.నరసింహమూర్తి, సిహెచ్ దివాకర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

11 నుంచి పెనుమంచిలిలో క్రీడా పోటీలు

ప్రజాశక్తి - ఆచంట

సంక్రాంతి సందర్భంగా పెనుమంచిలి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకూ కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సిహెచ్.అంజిబాబు, బి.షణ్ముఖ, డి.పెదబాబు, ఎస్.సూర్యం శనివారం విలేకరులకు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల తొమ్మిదో తేదీ సాయంత్రంలోపు తమ జట్టు పేర్లను 9640701105, 9573041930 నంబర్లకు తెలియజేయాలని తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి రూ.10, వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలుగా నిర్ణయించినట్లు నిర్వాహకులు తెలిపారు.


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న తాతాజీ

పాఠశాలలో తాతాజీ పరిశీలన

పాలకొల్లు: నాడు - నేడు ద్వారానే పాఠశాలల అభివృద్ధి అని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ తెలిపారు. శనివారం ఎంఎంకెఎన్‌ఎంహెచ్ స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి తిన్నారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ నాడు - నేడు ద్వారా 40 ఏళ్ల విద్యావ్యవస్థను మార్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం అడ్డాల నాని, పి.రాజకుమార్, పి.ధర్మారావు, జి.లక్ష్మీనారాయణ, ఎస్.సత్యవతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

50 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ఉండి: వెలువర్రు శివారు గరువు ప్రాంతంలో నాటు సారా స్థావరాలపై దాడిచేసి లీటర్ నాటు సారా స్వాధీనం చేసుకుని, 50 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని ఎస్ఇబి ఎస్ఐ మట్టా రామస్వామి తెలిపారు. గ్రామంలోని మహిళ ఇంటి వెనుక ప్రాంతంలో నాటుసారా కాస్తున్నట్లు సమాచారం అందడంతో అక్కడి వెళ్లామని, ఆమె పరారైందని తెలిపారు. మహిళలపై రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్స్ జి.పవన్‌సతీష్, వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 9/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

SRINIVASARAO RANGA & Other
.... **Opponents**

To
1. SRINIVASARAO RANGA, S/o. Chennakesava Rao, aged about: 44years, Occ: Business, R/o. 11-3-148, RAMATAKIESLANE, MACHERLA, GUNTUR,ANDHRA PRADESH.
2. BABU RAO SIRIGINEEDI, S/o.RAMA KRISHNA S, aged about 40 years, Occ: Engineer In KCP Cement, R/o. 5-137/2, RELANGIIRARVARAM, GUMMAMPADU, W.GODAWARI,ANDHRA PRADESH.
3. RAVINDRA BABU LOKAM, S/o.APPAIAH L, aged about 31 years, Occ: Teacher, R/o. 1-25, NEAR BRIDGE, VEDASWARAM, GUNTUR DIST,ANDHRA PRADESH.
4. RAGHAVENDRA RAO DOGUPARTHI, S/o.PURNA CHANDRA RAO D, aged about 34 years, Occ: Chemist, R/o. E/102, KCP NEW COLONY, MACHARLA, GUNTUR DIST,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023..

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023. at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date:01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 11/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

SUBBARAO PANDI & Other
.... **Opponents**

To
1. SUBBARAO PANDI, S/o. Seshaiah, aged about: 46years, Occ: Head Constable SPF- 1119, R/o. 9-7-335, EASTMARUTHI NAGAR, CHAMPAPET, SANTHOSH NAGAR,SANTHOSH NAGAR,HYD.
2. NARAYANA RAO POLAKI, S/o.RAMULU P, aged about 38 years, Occ: Head Constable SPF-1518, R/o. 3-60, EDUREPALLI,KEDARI PURAM, PALASA, SRIKAKULAM DIST,ANDHRA PRADESH.
3. RANJITH VUPPULA, S/o.RAJENDER V, aged about 29 years, Occ: Constable SPF-4409, R/o. 1-1-1584, KAZIPET, VENKATADRI NAGAR, HANUMAKONDA, WARANGAL DIST,TELANGANA.
4. RAGHAVA RAO GOBERU, S/o.SREE RAMA KRISHNA G, aged about 35 years, Occ: Constable SPF-3254, R/o. 6-11, GUNTALA,POLAVARAM MD, WEST GODAVARI DIST, ANDHRA PRADESH.
5. VANESH KUMAR THODETI, S/o.YELLAIAH T, aged about 44 years, Occ: Constale SPF-1906, R/o. 1-68/2, YELLAMBAZAR, WARANGAL DT, T.G.
6. DURGARAO PALAKEEDU, S/o.NARASAIAH P, aged about 29 years, Occ: Constable SPF-4991, R/o. 2-3-603/49/B, NEW PREM NAGAR , AMBARPET, HYDERABAD, T.G.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

రైతులతో ఇ-పంట నమోదు చేయించాలి

ప్రజాశక్తి - కాళ్ల

దాళ్వాలో రైతులతో ఇ-పంట నమోదు చేయించాలని వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆకివీడు ఎడిఎ కెఎస్ఎస్.శ్రీనివాసరావు సూచించారు. కాళ్లలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ విస్తరణ అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చామర్తి జయవాసుకి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఏలూరు అ॥సి॥ సివిల్ కోర్టులో
E.P.No. 46/2018
O.S.No. 349/2014

బిట్వీన్:
Md.Akbar Saleem ...*DHR*
AND
అనగాని రంగారావు
అనగాని గోపాలమ్మ ...*JDR's*

పై నెంబరు వారెంటు గ్రంథంలో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై ఏలూరు అ॥సి॥సివిల్ కోర్టులో **ది.20-01-2023న ఉదయం గం॥ 10:30 ని॥ల నుండి బహిరంగ వేలం వేయబడును.** కావలసిన వారు సదరు వేంలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

ప॥గో॥జిల్లా, ఏలూరు సబు రిజిష్ట్రీ, పెదవేగి మండలం, లక్ష్మీపురం గ్రామం, ఆర్.ఎస్.నెం.767/8, దక్షిణం ప్రక్క Ac.0-20 Cents Out of Ac.1-00 భూమికి హద్దులు (కోర్టు ఆర్డరు ప్రకారం)
తూర్పు: అనగాని రాజారావు
పడమర: తాతా పోతురాజు
దక్షిణం: కొమ్మరెడ్డి విజయలక్ష్మి
ఉత్తరం: కొనకళ్ళ రాజు వగైరా

డి.హెచ్.ఆర్. విలువ : రూ. 5,00,000/-
అమీనా విలువ : రూ.5,00,000/-
డి.ఎస్.వి.మాణిక్యాలరావు
అడ్వకేట్, ఏలూరు.

<u>సేల్ నోటీసు</u>
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్‌సివిల్ జడ్జి : ఏలూరు
ఇ.పి.నెం. 79/2019
<u>ఓ.ఎస్.నెం. 74/2014</u>

బిట్వీన్:
మంత్రిప్రగడ వేణుగోపాలరావు
...పిటీషనరు /డి. హెచ్.ఆర్
అండ్
1) పెదకోటి నరశింహారావు (డైడ్)
2) పెదకోటి శ్రీనివాసరావు
...రెస్పాండెంట్లు /జె.డి.ఆర్స్

పై నెంబరు గల గ్రంధములో రెస్పాండెంట్లు /జె.డి.ఆర్స్., డి.హెచ్.ఆర్. గారికి చెల్లించవలసిన బాకీ వసూలు నిమిత్తం ఈ క్రింది పేర్కొన్న షెడ్యూలు ఆస్థిని శ్రీ కోర్టు వారు బహిరంగ వేలము వేయుటకు గాను పేపరు పబ్లికేషనుకు ఆర్డరు వేసియున్నారు. కావున సదరు ఆస్థిని **ది.31-01-2023వ తేదీన దావా ఆస్థిని అమ్ముటకు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఏలూరు వారి కోర్టులో బహిరంగ వేలము జరుపబడును.** ఔత్సాహిక కొనుగోలు దారులు పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు వారి యొక్క ఐడెంటీలతో వేలంలో పాల్గొని షెడ్యూలు ఆస్థిని పొందగలరు.

<u>షెడ్యూలు</u>

పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు మండలం, మల్కాపురం గ్రామంలో ఆర్.ఎస్.నెం. 312లో డో.నెం. 2-45 ఉత్తరం వైపున గల 454 చ॥గ॥ స్థలములో 201.06 చ॥గ॥ ఇంటి స్థలమునకు హద్దులు:
తూర్పు: పంట కాలువ మరియు జాయింటు దారి.
పడమర: బూరెల నాగమణి.
ఉత్తరం: లుకలాపు దుర్గారావు.
దక్షిణం: పెదకోటి సింహాచలం వారి స్థలం.

ఇదే ఆర్.ఎస్.నెం.లో 14.4 చ॥గ॥ దారి స్థలము 1/3వ అవిభక్త హక్కుతో.

<u>డి. హెచ్.ఆర్.విలువ : రూ. 4,00,000/-</u>
<u>రిజిస్ట్రార్ విలువ : రూ. 8,04,240/-</u>

నరుకుళ్ళ కృష్ణమూర్తి
నక్కా మదన మోహన నాగరాజు
మల్లిడి ప్రభాకర రెడ్డి
అడ్వకేట్స్, ఏలూరు.
సెల్: 98481 07518

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తణుకు, ప॥గో॥జిల్లా
ఈ.పి.నెం.70/2018 ఇన్
<u>ఓ.యస్.నెం.202/2010</u>

బిట్వీన్:
కంచి మంగాయమ్మ ***...డి. హెచ్.ఆర్ /వాది***
మరియు
జోగి రాఘువులు వగైరా
...జే.డి.ఆర్స్ /ప్రతివాదులు

<u>డి.హెచ్.ఆర్ /వాది తరుపున చేసిన వేలం ప్రకటన</u>

పై నెంబరు గ్రంధం నందు జె.డి.ఆర్స్ తాలూకు దిగువ ఈ.పి.షెడ్యూల్ ఆస్తి **ది.23-01-2023వ తేదీన ఉదయం 10:30 గం॥ల లగాయితు తణుకు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.**

<u>షెడ్యూల ఆస్తి వివరం</u>

పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్ట్రార్, తణుకు సబ్‌డివిజన్‌లో చేరిన ఇరగవరం మండలం, కాకుల ఇల్లిందలపర్రు గ్రామ పంచాయితీ ఏరియాలో సదరు గ్రామం తాలూకు రి.స.నెం. 112/1రు దాఖలా డో.నెం. 4-131కు సమీపాన గల 91.7.0 చ॥గ॥ (లేదా) 76.72 చ॥మీ॥ స్థలము అందుగల ఆర్.సి.సి. డాబాకు హద్దులు కొలతలు:
తూర్పు: పంచాయితీ రోడ్ -29 అడుగులు.
దక్షిణం: చింతపల్ల రామలక్ష్మి గారి స్థలం -27 అడుగులు.
పడమర: జోగి రంగారావు గారి కుమారుని తాలూకు స్థలం -32 అడుగుల 3 అంగుళాలు.
ఉత్తరం: గ్రామకంఠం పోరంబోకు భూమి -27 అడుగులు.

పై హద్దుల మధ్య చ॥గ॥ 91.7.0ల స్థలమున్నూ అందు గల 510 చ॥అ॥లలో గల ఆర్.సి.సి. డాబాయున్నూ, ఒక కొబ్బరి చెట్టు, ఒక హేండ్ పంపు, నెం.247 గల ఎలక్ట్రికల్ సర్వీస్ న్నూ, యావత్తూ ఈజిమెంట్ హక్కులు వగైరాలతో సహా.

డి. హెచ్.ఆర్. విలువ : రూ.3,00,000/-
జె.డి.ఆర్. విలువ : తెలుపలేదు
అమీనా విలువ : రూ.11,00,000/-లు
మార్కెట్ విలువ (సర్టిఫికెట్ ప్రకారం) : రూ.6,00,670/-

శ్రీగోటేటి భాస్కరమూర్తి,
శ్రీగోటేటి సత్యవెంకట వరప్రసాద్,
తణుకు, అడ్వకేట్స్, తణుకు-534211
06-01-23. సెల్: 93900 18122